# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ సంపుటి : 2 సంచిక : 294 గురువారం 17- 04 - 2025 పేజీలు : 08 వెల : 5

www.telanganamuchatlu.in




**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209

## తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులు

**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణలో పెట్టుబడుల పెట్టేందుకు పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ప్రజాప్రభుత్వం తీసుకొచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ న్యూ ఎనర్జీ పాలసీకి ఆకర్షితులై తెలంగాణలో పెట్టుబడులకు ఆయా కంపెనీలు ముందుకు వస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ వేదికగా జరిగిన కార్యక్రమంలో భట్టి విక్రమార్క సమక్షంలో 29 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులకు %ు+ =జుణజూ%తో ఎకోరేస్ ఎనర్జీ ఇండియా, జీపీఆర్ఎస్ ఆర్య కంపెనీ ప్రతినిధులు ఎంవోయూ చేసుకున్నారు. ఈ సందర్భంగా.. తెలంగాణ ప్రభుత్వ న్యూ ఎనర్జీ పాలసీతో సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు టీమ్ దావోస్ వెళ్ళినప్పుడు సన్ పెట్రో కంపెనీ 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తికి 20వేల కోట్ల రూపాయలు పెట్టుబడులకు ఎంవోయూ చేసుకున్నట్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు.అలాగే.. మెగా కంపెనీ 1500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి 7,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఈ రెండు కంపెనీలు డీపీఆర్ తయారు చేసే పనిలో ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు 27 వేల కోట్ల పెట్టుబడులతో 5,600 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ఎకోరేస్ ఎనర్జీ ఇండియా కంపెనీ, 15 జిల్లాల్లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టుల అభివృద్ధికి జీపీఆర్ఎస్ ఆర్య కంపెనీ 2 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ఎంఓయూ చేసుకున్నట్లు వెల్లడించారు భట్టి విక్రమార్క.

### గద్దర్ అవార్డ్స్ జ్యూరీ చైర్‌పర్సన్‌గా

## జయసుధ..



**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్ ఎఫ్‌డీసీ సమావేశ మందిరంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , జ్యూరీ ఛైర్మన్ సినీనటి జయసుధ అధ్యక్షతన తొలిసారి గద్దర్ అవార్డ్స్ జ్యూరీ సమావేశం జరిగింది. సినీ నటి జయసుధ ఛైర్మన్ గా 15 మందితో గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరిని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఈసమావేశంలో తెలిపారు తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎస్. హరీష్. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను ఛాలెంజ్ గా తీసుకుని ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు జయసుధ. తెలుగు చలనచిత్ర రంగానికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చే విధంగా వ్యవహరించాలని జ్యూరీ సభ్యులను కోరారు దిల్‌రాజు. జ్యూరీలో నిష్ణాతులైన వారిని ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డ్స్ ను ఇస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డ్స్ కు ఇంత స్పందన రాలేదన్నారు దిల్‌రాజు.ఇక గద్దర్ అవార్డ్స్

2లో

## భూ భారతి చట్టం ప్రారంభంపై మంత్రి కీలక ప్రకటన



**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణలో పలు రకాల భూ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో రానున్న రోజుల్లో అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించనుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో రేపటి (ఏప్రిల్ 17) నుంచి ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ చట్టం ద్వారా, భూముల సంబంధిత వివాదాలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉ ందన్నారు.భూ భారతి చట్టం, తెలంగాణలో భూముల సమస్యలను పరిష్కరించడానికి రూపొందించబడింది. ఈ చట్టం ప్రకారం, రాష్ట్రంలోని పలు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయి. ఈ సదస్సుల ద్వారా, ప్రజలకు భూ భారతి చట్టం గురించి అవగాహన కల్పిస్తారు. ఈ నేపథ్యంలో నారాయణ్‌పేట జిల్లా మద్దూర్ మండలంలోని కాజాపురం గ్రామంలో ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి మంత్రి శ్రీనివాసరెడ్డి సిద్ధమయ్యారు.ఈ చట్టాన్ని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా భూముల సంబంధిత వివాదాలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ప్రజలకు స్పష్టంగా

2లో

## తెలంగాణ పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



**తెలంగాణ ముచ్చట్లు :** దేశంలోనే అత్యుత్తమ పనితీరు కబరుస్తూ.. తెలంగాణ పోలీసు శాఖ అగ్రస్థానంలో నిలిచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రశంసించారు. తెలంగాణ పోలీసు శాఖకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాల్లో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచినట్లు 'ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 తేల్చింది. ఈ నివేదికను టాటా ట్రస్ట్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ వంటి ప్రఖ్యాత సంస్థలు రూపొందించాయి. ఇందులో తెలంగాణ పోలీసులకు గొప్ప గుర్తింపు దక్కడం వారి

2లో


## సింగరేణి చరిత్రలో కొత్త అధ్యాయం.

**తెలంగాణ ముచ్చట్లు :** సింగరేణి సంస్థ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైంది. తొలిసారి ఇతర రాష్ట్రాల్లో తవ్వకాలు చేపట్టింది , సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (%ూజజజూ%). బుధవారం(ఏప్రిల్ 16) నుంచి ఒడిశాలోని నైనీ బొగ్గు గనిలో ఉత్పత్తి ప్రారంభించింది. ఈమేరకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. భారతదేశ ఇంధన భద్రత, ఆర్థిక వృద్ధికి ఇది గర్వకారణం అన్నారు. సింగరేణి విస్తరణ, పెరుగుతున్న సహకారాన్ని సూచిస్తుందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో కేంద్ర ప్రభుత్వం, బొగ్గు మంత్రిత్వ శాఖ తరపున, ఈ బొగ్గు బ్లాక్ నిర్వహణలో ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మొత్తం సింగరేణి కుటుంబం విజయం సాధించాలని, రాబోయే అనేక మైలురాళ్లను అధిగమించాలని కోరుకుంటున్నట్లు కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా వెల్లడించారు.




## హిందూ ట్రస్ట్‌లో ముస్లింలను అనుమతిస్తారా..?



**తెలంగాణ ముచ్చట్లు :** వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన అనేక పిటిషన్లను విచారించిన సుప్రీం కోర్టు, కొత్త చట్టంలోని అనేక నిబంధనల గురించి స్పందించింది. ముఖ్యంగా వక్ఫ్ ఆస్తులపై నిబంధనల గురించి కఠినమైన ప్రశ్నలు వేసింది. కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను చేర్చే నిబంధనపై సుప్రీంకోర్టు ఎక్కువ దృష్టి పెట్టింది. ఈ నిబంధనను ఆధారంగా చేసుకొని.. కేంద్ర ప్రభుత్వం ముస్లింలను హిందూ ఛారిటబుల్ ట్రస్టులలో భాగం కావడానికి అనుమతిస్తుందా? అంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది.కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ప్రశ్నిస్తూ.. "వక్ఫ్ బై యూజర్"ను ఎలా అనుమతించలేరని ప్రశ్నించింది, ఎందుకంటే చాలా మందికి అటువంటి వక్ఫ్‌లను నమోదు చేసుకోవడానికి అవసరమైన

2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
గురువారం 17-04- 2024


## గద్దర్ అవార్డ్స్ జ్యూరీ చైర్‌పర్సన్‌గా జయసుధ..

కు అన్ని కేటగిరీ లకు కలిపి 12వందల 48 నామినేషన్లు అందినట్లు దిల్ రాజు తెలిపారు. ఈ నెల 21 వ తేదీ నుండి నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ గద్దర్ అవార్డులకు వివిధ క్యాటగిరిల ఎంట్రీ ల నుంచి వచ్చిన నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ గురించి సభ్యులు చర్చించారు. ఈ పురస్కారాలకు వ్యక్తిగత క్యాటగిరి లో 11వందల 72, ఫీచర్ ఫిలిం, బాలల చిత్రాలు, డెబిట్ చిత్రాలు, డాక్యుమెంటరీ లేదా లఘుచిత్రాలు, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర క్యాటగిరిలలో 76 దరఖాస్తులు వచ్చినట్టు జ్యూరీ తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ కు అందిన నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని జ్యూరీ సభ్యులను ఎఫ్ డి సి ఛైర్మన్ దిల్ రాజు కోరారు.

## తెలంగాణ పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

కృషికి దక్కిన గౌరవమని, ఈ ఘనత రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు సీఎం రేవంత్ రెడ్డి యావత్ పోలీసు సిబ్బందికి ట్వీట్ ద్వారా అభినందనలు తెలిపారు. శాంతిభద్రతలు కాపాడడం, నేరాలను నియంత్రించడం, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదులో పారదర్శకత చూపడం ద్వారా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతి, న్యాయం నిలబెట్టడంలో విజయవంతమయ్యారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## హిందూ ట్రస్ట్‌లో ముస్లింలను అనుమతిస్తారా..?

పత్రాలు ఉండవు. దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరసనలకు దారితీసిన కొత్త వక్ఫ్ చట్టాన్ని సవాలు చేస్తూ 73 పిటిషన్లు దాఖలు అయ్యాయి. పిటిషనర్లలో ఒకరి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ.. కొత్త చట్టంలోని అనేక నిబంధనలు మతపరమైన వ్యవహారాలను నిర్వహించుకునే స్వేచ్ఛకు హామీ ఇచ్చే రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘిస్తున్నాయని అన్నారు.

## గంగారంలో పోషణ పక్వాడ ప్రతిజ్ఞ!





**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:** బుధవార%శీ% సత్తుపల్లి మండల పరిధిలో గంగారం గ్రామం (3)వ అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ సూపర్ వైజర్ ఇజ్జిగాని గంగాజలం ఆధ్వర్యంలో చిన్నారులతో, లబ్ధిదారులతో పోషణ పక్వాడ ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణీ స్త్రీలకు గోల్డెన్ డేస్ ప్రాముఖ్యతను వివరించారు. ఏప్రియల్ లో ప్రసవించిన అంగన్వాడీ లబ్ధిదారురాలుకు చీర సారె పెట్టారు. అంగన్వాడీ టీచర్స్ షకీనా,భాను,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ మొక్కలు నాటొద్దు.

కోనో కార్పస్ మొక్కలపై ప్రజల్లో రోజురోజుకు పెరిగిపోతున్న ఆపోహలతో కీలక నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. కొత్తగా నాటోద్దు.. ఉన్నవి నరకొద్దంటూ ఆదేశాలు జారీ చేసినట్లు జీహెచ్ఎంసీ %ఖదీణ% అడిషనల్ కమిషనర్ సుభద్ర చెప్పారు. కోనో కార్పస్ చెట్లపై అపోహలొద్దని.. కోనో కార్పస్ చెట్లను నరికితే చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏ చెట్టును తొలగించాలన్నా %చీూజ% తీసుకోవాలి.. అలా కాకుండా ఇష్టం వచ్చినట్లు తొలగిస్తే చర్యలు తప్పవంటూ వార్నింగ్ ఇచ్చారు జీహెచ్ఎంసీ %ఖదీణ% అడిషనల్ కమిషనర్ సుభద్ర. ఎక్కడైనా ఏదైన ఇబ్బందులు తలెత్తితే జీహెచ్ఎంసీ అధికారులకు సమాచారం ఇస్తే చర్యలు చేపడతామన్నారు.ఇదీలా ఉంటే కోనో కార్పస్ చెట్లు కొంతమంది వెరీ గుడ్ అంటే.. మరికొంతమంది ప్రాణానికే ప్రమాదమని చెప్తున్నారు. ఫైనల్‌గా ఆస్తమా వస్తుందనే ప్రచారంలో కొంత నిజం ఉన్నా..

## భూ భారతి చట్టం ప్రారంభంపై మంత్రి కీలక ప్రకటన

తెలియజేస్తారు. దీంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించబడతాయి. ఈ సదస్సులలో, ప్రజలు తమ భూములపై ఉన్న సమస్యలను, వివాదాలను ప్రభుత్వ అధికారులకు తెలియజేయవచ్చు. ఈ విధంగా, ప్రజలతో నేరుగా సంబంధం ఏర్పడుతుంది. వారి సమస్యలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.భూ భారతి చట్టం ప్రకారం, కోర్టు పరిధిలో ఉన్న భూముల మినహా ప్రతి దరఖాస్తును మే 1వ తేదీ నుంచి పరిష్కరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇది ప్రజలకు ఒక మంచి అవకాశం, ఎందుకంటే వారు తమ భూములపై ఉన్న వివాదాలను త్వరగా పరిష్కరించుకోవచ్చు. ఈ చట్టం ద్వారా తెలంగాణలో భూముల సమస్యలు తగ్గుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. భూములపై ఉన్న వివాదాలు, అన్యాయాలు, ఇతర సమస్యలు పరిష్కరించబడితే, ప్రజలు సంతోషంగా జీవించగలుగుతారు.

## కాకరకాయతో ఏన్నో ఆరోగ్య ప్రయోజనాలు.



**సంగారెడ్డి జిల్లా బ్యూరో ఏప్రిల్ 16: తెలంగాణ ముచ్చట్లు:** ఆరోగ్యానికి మంచిదైనా ఆహారం రుచిగా లేకుంటే అస్సలు తినం. అలాంటి పదార్థల్లో కాకరకాయ ఒక్కటి. చాలా మంది కాకర పదం వింటేనే అమ్మో కాకరకాయ కూర అని పెదవి విరుస్తారు. కాకరకాయలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిలో విటమిన్ ఏ, విటమిన్ బి, విటమిన్ సి, బీటా కెరోటీన్, ఐరన్, పొటాషియం, జింక్, మెగ్నీషియం సమృద్ధిగా లభిస్తాయి.కాకరకాయలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందుకే తరచూ కాకరకాయ తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. తిన్న ఆహారం బాగా జీర్ణం అవుతుంది. అజీర్తి కూడా దరి చేరదు. కాకరకాయలో ఉన్న చేదు కడుపులో ఉన్న నులి పురుగులు, ఇతర క్రిములను నాశనం చేస్తుంది.కాకరకాయ తరచుగా తినడం వల్ల శరీరంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ కరిగి.. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందట. కాకరకాయలో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీని పెంచుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. కాకరకాయలు తింటే ఇన్ఫెక్షన్స్ వంటివి రావు. కాకరకాయలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తింటే ఫ్రీరాడికల్స్ వల్ల నష్టం రాదు, కణాలు ఆరోగ్యంగా మారుతాయి.కాకరకాయలో ఉండే మెగ్నీషియం, పొటాషియం గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తపోటుని కంట్రోల్ చేస్తాయి. కాకరకాయ తింటే గుండె సమస్యలు, స్ట్రోక్ వంటివి రావు. కాకరకాయలో ఉండే చేదు జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. కాకరకాయలు తినడం వల్ల బరువు కూడా అదుపులో ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

## ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత వస్తుంది....

- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ
- మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలను, మగ పిల్లలతో సమానంగా చూడాలి.
- రఘునాధపాలెం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుడితే ఇంటికి పరిపూర్ణత వస్తుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రూపొందించి ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికార్లచే నిర్వహించే మా పాప – మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా రఘునాధపాలెం గ్రామంలోని వాంకుడోత్ సునీత నరేష్ దంపతులకు 19 మార్చి, 2025న రెండవ ఆడపిల్ల జన్మించిన విషయం తెలిసి, వారి ఇంటికి బుధవారం నాడు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మన ఆలోచనల్లో మార్పు వస్తే ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు, మగ పిల్లలతో సమానంగా చూడడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలకు మంచి విద్య, వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందజేయాలని తెలిపారు. ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి వారి భావాలకు గౌరవం ఇస్తూ కుటుంబ సభ్యులు తోడుగా నిలువాలని అన్నారు.

స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, సమాజంలో ఆడపిల్ల ఆవశ్యకత ఏలాంటిదో ఇంచార్జ్ కలెక్టర్ వివరించారు.

జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి స్ఫూర్తి, తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు అందిస్తున్నామని తెలిపారు.

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆడపిల్లల తల్లిదండ్రుల ఇంటికి





వెళ్లి జిల్లా అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికేట్ అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన ఏఎస్సై యండీ. సౌకత్ అలీ కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్స్‌గ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.కార్యక్రమంలో ఏ ఓ చంద్రకళ పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తప్పవని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అధికారులకు సూచించారు.బుధవారం పెద్దమందడి మండలం మణిగిల్ల,జగత్పల్లి,అల్వాల,దొడగుంటపల్లి,చిన్నమందడి,వీరాయపల్లి, జంగమయ్యపల్లి గ్రామాలలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.తేమశాతం వచ్చిన అందరి రైతులతో సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలని గన్ని బ్యాగుల ఇబ్బందులు లేకుండా, కొలతలల్లో తేడా లేకుండా, ధాన్యం విక్రయించగా వచ్చిన మొత్తాలను సకాలంలో అన్నదాతల ఖాతాల్లో వేసేందుకు కావలసిన పత్రాల సేకరణలో నిర్లక్ష్యం వహించరాదని, ధాన్య సేకరణ విషయంలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు, రమేష్ యాదవ్, శ్రీనివాసరెడ్డి, బాల్ చంద్రయ్య, సాక వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య గౌడ్, సత్యరెడ్డి, దొడగుంటపల్లి మాజీ ఎంపీటీసీ సాయి భార్గవి రాజశేఖర్, అమ్మపల్లి వెంకటేశ్వర రెడ్డి, గట్టు యాదవ్, బాలు, వెంకటయ్య, వెంకటేశ్వర్ రెడ్డి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా సమాఖ్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్క పంపిణీ

## -బి ఆర్ ఎస్ నాయకులు గడ్డం శ్రీను



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
చింతకాని మండలం నాగిలిగొండ గ్రామం చెందిన బోరిగొర్ల సత్యం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న సందర్భంగా ఎమ్మెల్సీ %డ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సిఫారసుతో మంజూరు చేసిన సీఎంఆర్ చెక్కు రు.19500 ను బి ఆర్ ఎస్ మండల నాయకులు గడ్డం శ్రీను మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చాట్ల భగవాన్, కొంగర రాము, మద్దినీ వెంకటేశ్వర్లు ,అరికోట్ల ప్రసాదు, అరికోట్ల సుమన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# వెల్టూర్ లో శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి జన్మదిన వేడుకలు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పారాశ్రీ స్వామి జన్మదిన వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్వామి జన్మదినం సందర్భంగా...గ్రామానికి చెందిన భక్తుడు గుండెల ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న శ్రీ సిద్ధి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్న వయసులో ఓ కుగ్రామంలో జన్మించి 12 సంవత్సరాలు పండరీపురంలో తపస్సు చేశారని, తన గ్రామంలో 52 రకాల మట్టితో ఒకే గర్భంలో కనురెప్ప ఆర్పకుండా గంట 45 నిమిషాలలో అమ్మవారిని స్థాపించి అంబాత్రియ క్షేత్రాన్ని నెలకొల్పాడని అన్నారు. శ్రీ అంబత్రేయ ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ సనాతన ధర్మం కోసం, ప్రజలను ఆధ్యాత్మిక మార్గంలో నడిపించడానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.



చిన్న వయసులోనే ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకొని, ఆధ్యాత్మిక రంగంలో అంచలంచలుగా ఎదుగుతున్న ఆ మహా ఋరిషి ఆదిత్య పరాశ్రీ స్వామీజీ అని స్వామీజీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ.. హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండెల ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్, సాకలి యాదయ్య, వివేక్ సాగర్, వడ్డె శేఖర్, బండి ప్రవీణ్, సుంకరి యాదయ్య, కుమ్మరి కొండన్న, ఏర్పుల రాములు, నరాల బాబు, అర్చకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు గేటు బహూకరణ.



**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.**
హసన్ పర్తి మండలం జయగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న పొలుసాని అనిత సురేందర్ రెడ్డి తన తండ్రి కీర్తిశేషులు పొ లుసాని అనంతరెడ్డి జ్ఞాపకార్థం గేటు బహూకరణ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఇ.రాజిరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరిశెట్టి శ్రీధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి గేటు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిఎచ్ఎస్ ఎల్లపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్, రవీందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,సిఆర్పి రాజ్ కుమార్,ఉపాధ్యాయులు శ్రీహరి, కుమారస్వామి,యాకయ్య,విష్ణుమూర్తి, శ్రీధర్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పశువులకు ఉచిత గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలి.

## పశు వైద్యాధికారి డాక్టర్ మాచవరం మాళవిక.



**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.** హసన్ పర్తి పశు వైద్యశాలలో ఉచిత గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం ప్రారంభమైందని పశు వైద్యులు డాక్టర్ మాచవరం మాళవిక తెలియజేశారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15వ తేదీ నుండి వచ్చేనెల 14వ తేదీ వరకు నెల రోజులపాటు హసన్ పర్తి పశు వైద్యశాల పరిధిలోని ఆయా గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం పశు వైద్య సిబ్బంది వచ్చి ఉచితంగా టీకాలు వేస్తారని తెలిపారు. గాలి కుంట వ్యాధి అనేది చాలా ప్రమాదకరమైనదని పశువులలో కాలుకు,గిట్టల మధ్య పుండ్లు నోటిలో పుండ్లు ఏర్పడతాయని ఈ వ్యాధి సోకిన పశువులు చాలా బలహీన పడతాయి. కావున రైతులు తమ పశువులకు ఉచితంగా టీకాలు వేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పశు వైద్యాధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివెల్ వో బింగి సురేష్,జె వివో శారద,ఎల్ ఎస్ ఏ నబి,సాదిక్, రాహుల్ రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పెద్దపెండ్యాల గ్రామ యూత్ అధ్యక్షులుగా మునిగాల వంశీ



**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగానికి కొత్త అధ్యక్షుడిని నియమించారు. గ్రామంలోని పార్టీ కార్యకర్తల సలహా, సూచనలతో పాటు యువతలో నాయకత్వ సామర్థ్యం ఉన్న వ్యక్తిగా మునిగాల వంశీకి అధిక మద్దతు లభించింది. ఈ నేపథ్యంలో మునగాల వంశీని యువజన విభాగం అధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు పార్టీ గ్రామ శాఖ ప్రకటించింది. ఈ నియామకాన్ని మాజీ ఎంపీపీ నిమ్మ కవిత రాజిరెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు వల్లాల రాజు సమక్షంలో అధికారికంగా ప్రకటించారు. గ్రామ రాజకీయాల్లో యూత్ శక్తిని సమర్థవంతంగా వినియోగించి పార్టీ బలోపేతానికి మునిగాల వంశీ కృషి చేస్తారని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.
అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మునిగాల వంశీ మాట్లాడుతూ..
యువతను సమీకరించి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని,పార్టీ ఆదేశాలను గౌరవంగా పాటిస్తూ పనిచేస్తానని తెలిపారు. కొత్త అధ్యక్షుడికి పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను,జనగాం శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకముగా కలిశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వల్లాల రాజు,రాజిరెడ్డి,మాజీ యూత్ అధ్యక్షుడు గడ్డం హరీష్,సోషల్ మీడియా ఇంచార్జి బుల్లెట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన బండి రమేష్ తక్షణమే క్షమాపణ చెప్పాలి

**తెలంగాణ ముచ్చట్లు :** :కూకట్పల్లి నియోజకవర్గం దయార్గూడ గ్రామంలో దేవుడిలా ప్రతిరోజూ పూజించే మాన్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అంబేద్కర్ జయంతి రోజు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ తీవ్రంగా అవమానించారనీ ఆరోపించారు. అంబేద్కర్ జయంతి నాడు బగ్గీ గుర్రపు బండిలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం ఊరేగింపు చేయగా అక్కడి కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహం బండి రమేష్ అవివేకం తోడై ర్యాలీలోని గుర్రపు బగ్గీలో అంబేద్కర్ చిత్రపటం కనిపించకుండా ఆయన స్థానంలో బండి రమేష్ ఎక్కి కూర్చొని కాలుమీద కాలు వేసుకొని ఫోటోలు దిగడం నిస్సందేహంగా అంబేద్కర్ అవమానించడమే అని అణగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిన అంబేద్కర్ జయంతి నాడు “జై భీమ్ ల “ సాక్షిగా ఓ అగ్రవర్ణ నాయకుడు దురహంకారంతో పెత్తందారీ పోకడలతో అవమానపరిచినా చూస్తూ ఫోటోలు తీస్తూ సంబరపడ్డ దళిత వర్గాల నాయకులు నిజంగా సిగ్గుతో తలదించుకోవాలనీ దేశోద్ధారకుల పట్ల ఆయనకున్న “అజ్ఞానానికి అద్దం పడుతుందనీ ఎద్దేవా చేశారు .ఇంత ఘోర తప్పిదానికి పాల్పడిన బండి రమేష్ తక్షణమే క్షమాపణ



చెప్పాలనీ కూకట్పల్లి ఆల్ పార్టీ నాయకులు, దళిత ఐక్య వేదిక వారు కలిసి వచ్చి కూకట్పల్లి వై జంక్షన్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి వినతి పత్రాన్ని అందజేసి జరిగిన ఘోర అవమానానికి తక్షణమే బండి రమేష్ బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలి అని అంతే మాత్రమే కాకుండా రమేష్ సహకరిస్తూ వత్తాసు పలుకుతున్న దళిత నాయకులు కూడా క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ ఎడ్ల ప్రభాకర్, ఎంఐఎం నాయకులు మహంకాళి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత, కూకట్పల్లి నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు బొట్టు విష్ణు, బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఎలగల సాయి, ఎమ్మార్పీఎస్ ఇంచార్జి ముత్యపాగా శ్రీనివాస్, మాల మహానాడు అధ్యక్షులు పబ్బతి కృష్ణ, ఫతేనగర్ నాయకులు బడోల్ల నాగేష్, శారద మరియు దళిత నాయకులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ మాతృమూర్తికి ఘన నివాళి: టి డబ్ల్యూ జె ఎఫ్

## జర్నలిస్ట్ కుటుంబసభ్యులకు ఫెడరేషన్ నేతల ఓదార్పు!



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నాగిరెడ్డి మాతృమూర్తి ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున పరమపదించారు. సమాచారం అందుకున్న టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్ లు ఖమ్మం నగరంలోని కిమ్స్ హాస్పిటల్ కు చేరుకుని జర్నలిస్ట్ నాగిరెడ్డిని పరామర్శించి నాగిరెడ్డి మాతృమూర్తి భౌతికఖాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈమేరకు నాగిరెడ్డి కుటుంబసభ్యులకు సానుభూతిని వ్యక్తపరిచారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన వారిలో మాధవ్ చౌదరి, జానిపాషా, లక్ష్మారెడ్డిలు తదితరులున్నారు.

## బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకొని. డిస్చార్జ్ ఆయన తరువాత అడ్డాకుల మండలం పొనకల్లు గ్రామంలో రెస్ట్ తీసుకుని, ఇటీవల అల్వాల గ్రామానికి వచ్చారు. బుధవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బాధితుడిని కలిసి పరామర్శించి ఆరోగ్య క్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల మాజి ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పసుల శ్రీనివాస్ యాదవ్, కె. లక్ష్మీకాంత్ , కె.బాల్ రెడ్డి, గోవర్ధన్, వెల్టూర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంటల వ్యవధిలో విద్యుత్ మరామత్తులు!

### ఏ ఈ శరత్ ను అభినందించిన పట్టణ వాసులు!



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:** బుధవారం ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణ విద్యుత్ ఉపకేంద్రంలో లింబ్ బ్లాస్ట్ అయి విద్యుత్ సరఫరా కు అంతరాయం కలిగింది. కేవలం గంటల వ్యవధిలోనే పట్టణ విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్ ఉబ్బన శరత్ ఖమ్మం నుండి టెక్నిషియన్లను రప్పించి మరామత్తులు చేయించారు. మధ్యాహ్నం 3:30 గంటలకు విద్యుత్ సరఫరాను ప్రజలకు అందించారు. దీంతో పట్టణ ప్రజలు, ఫ్యాక్టరీల యజమానులు ఏ.ఈ ఉబ్బన శరత్ కు కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో స్పందించి ఎండను సైతం లెక్కచేయకుండా పని చేసిన టెక్నీషియన్లకు శరత్ అభినందనలు తెలిపారు.

# పోలీసు స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.

- స్టేషన్ రికార్డులు, హిస్టరీ షీట్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూసుకోవాలి..
- కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ఆన్లైన్ బెట్టింగ్స్, సైబర్ ఫ్రాడ్స్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి..
- యస్.హెచ్.ఒ వీలైనంత ఎక్కువ సమయంలో ప్రజలలో ఉంటూ, మన చుట్టూ జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించాలి.
- యస్.హెచ్.ఒ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.





**సంగారెడ్డి జిల్లా బ్యూరో తెలంగాణ ముచ్చట్లు,**
ఝురాసంఘం, రాయికోడ్ హద్నూర్ పోలీసు స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ల పరిసరాలు, సిబ్బంది బ్యారక్స్ పరిశుభ్రతను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డ్ లను తనిఖీ చేసి ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ప్రతి వర్టికల్ కు ఒక అధికారిని నియమించి, రికార్డ్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని యస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, మిస్సింగ్ కేసుల చేదనకు స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేయాలని యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేశారు. సిబ్బంది అధికారులు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, సిబ్బంది అధికారులు 24 / 7 అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో కృషి చేయాలని అన్నారు. హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్ పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్, పెట్రోల్లింగ్ అధికారులు వీధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బంది వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా సీట్, హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మన చుట్టూ జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్ గురించి, రోడ్డు ప్రమాదాల గురించి కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా జిల్లా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం, తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పార్ట్ లు గుర్తించి, సూచిక బోర్డు లను ఏర్పాటు చేయించాలన్నారు. యస్.హెచ్.ఒ వీలైనంత ఎక్కువ సమయంలో ప్రజలలో ఉంటూ, మన చుట్టూ జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పిస్తూ వారిని అప్రమత్తం చేయాలి అన్నారు. విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ఈ-పెట్టి కేసులు నమోదు చేయాలని యస్.హెచ్.ఒ లకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి.

## జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.







**మెదక్ జిల్లా బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**
రోడ్డు ప్రమాదాల నివరణకు చర్యలు తీసుకోవాలి.
ప్రజలకు సమార్ధవంతమైన సేవలు అందిచాలి.
నెలవారి నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి పోలీస్ స్టేషన్లలో ఉన్న
పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్ %ఽ% నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు.
గ్రేవ్ %ఽ% నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి పోలీస్ అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అంధించాలని అన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. అధేవిధంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.
జిల్లా పోలీసు అధికారులకు సిసి కెమెరాల పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. రద్దీ గల ప్రదేశాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. దీని వలన నేరలను చేధించడంలో సిసి కెమెరాలు ఉపయోగపడుతాయని, గతం లో చాలా కేసులు సిసి కెమెరాల ద్వారా నేరస్తులను గుర్తించడం జరిగిందని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి మహేందర్ రెడ్డి, తూప్రాన్ డిఎస్పీ వెంకట్ రెడ్డి, మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్, సైబర్ క్రైమ్ డిఎస్పీ సుభాష్ చంద్ర బోస్, ఎఆర్ డిఎస్పీ రంగా నాయక్, మెదక్ టౌన్ సిఐ నాగరాజు మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, అల్లాదుర్గ్ సిఐ రేణుక, తూప్రాన్ సిఐ రంగా కృష్ణ ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్, ఎసై లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

# తల్లిదండ్రులు లేని చిన్నారులను అక్కున చేర్చుకున్న మహేష్ బాబు ఫౌండేషన్.

- రూ.30 వేలు స్కాలర్షిప్ అందజేత
- విశ్వశాంతి లో చేరిన చిన్నారులు








**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి మండలం కాకర్లపల్లి లో తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద విద్యార్థులు చల్లారి ప్రదీప్ కుమార్, శ్రీ శరణ్య, సూపర్ స్టార్ కృష్ణ స్కాలర్ షిప్ కు ఎంపికయ్యారు.
ఆ చిన్నారుల చదువు నిమిత్తం మహేష్ బాబు ఫౌండేషన్ నిర్వాహకులు నమ్రత రూ.30 వేలు స్థానిక విశ్వశాంతి విద్యాలయానికి చెల్లించారు. ఈ సందర్భం పురస్కరించుకొని బుధవారం విశ్వశాంతి లో జరిగిన సమావేశంలో మహేష్ బాబు, నమ్రత లకు అభిమాన సంఘ బాధ్యులు అభినందనలు తెలిపారు. ఈ చిన్నారుల తల్లి గుండె జబ్బుతో తండ్రి మెదడు జబ్బుతో రెండేళ్ల క్రితం చనిపోయారు. సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘ బాధ్యులు గుమ్మడి రవికృష్ణ, కోటమర్తి వెంకటేశ్వరరావు, చల్లారి సత్యనారాయణ ల ద్వారా ఇటీవల విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ విషయం హీరో మహేష్ బాబు సతీమణి నమ్రత దృష్టికి తీసుకు వెళ్లారు. చక్కటి విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలో వీరిని చేర్పిస్తే అందుకు అయ్యే ఖర్చును తాను చెల్లిస్తానని నమ్రత వారికి సూచించారు.ఆమె సూచన మేరకు శ్రీ శరణ్య (6వ తరగతి), ప్రదీప్ కుమార్ (7వ తరగతి) లను స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో చేర్పించారు. ఫౌండేషన్ ద్వారా ఆ మొత్తాన్ని చెల్లించారు. ఈ కార్యక్రమంలో సృజన సాహితీ సంస్థ నిర్వాహకులు రామకృష్ణ, విశ్వశాంతి యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్.

**18 ద్విచక్ర వాహనాలు,ఒక సెల్ ఫోను స్వాధీనం.**





**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:** వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ని హసన్ పర్తి పోలీసులు ద్విచక్ర వాహనల చీరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసునట్లు కాజీపేట ఏసీబీ తిరుమల్ తెలియజేశారు.రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ ఉన్న ద్విచక్ర వాహనాలె లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. నిందితుడి నుండి సుమారు పది లక్షల విలువగల 18 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోజున హసన్ పర్తి పోలీసులు మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంలో తనిఖీ లను గమనించి అక్కడి నుండి తప్పించుకునే ప్రయత్నం చేయగా పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకోవడంతో పాటు అతని వద్ద ద్విచక్ర వాహనానికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో పోలీసులు నిందితుడిని విచారించగా జనగామ జిల్లా, చిలుకూరు మండలం,ఫతేపూర్ గ్రామస్తుడని ప్రస్తుతం గోపాల్పూర్ లో నివాసం ఉంటున్న గగులోతు చందూలాల్ (24) గత కొద్ది రోజులుగా తనకు డ్రైవింగ్ లైసెన్సు లేనందున స్నేహితుడి లాగిన్ ఐడి తో జొమాటో, స్విగ్గీ,రాపిడో,సంస్థల్లో పని చేస్తున్నాడని వీటి ద్వారా వచ్చే ఆదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించుకోవాలనుకుని ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్రయిస్తే వచ్చే డబ్బుల ద్వారా జల్సాలు చేయాలనుకుని హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 7, హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో3, కేయూసి పరిధిలో ఒక ద్విచక్ర వాహనాన్ని చోరీ చేయడంతో పాటు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ లో 4, భువనగిరిలో 2, హైదరాబాదులో 1 చొప్పున మొత్తం 18 ద్విచక్ర వాహనాలను నిందితుడు చోరీ చేసినట్లు తెలిపారు.చోరీ చేసిన వాహనాలను అవకాశం చూసుకుని విక్రయించేందుకు భద్రపరుచుకున్నాడు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు చోరీ అయిన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లుగా ఏసీపి వెల్లడించారు. నిందితుడిని పట్టుకొని చోరీకి గురైన వాహనాలను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీం,ఏసీపీ తిరుమల్,హసన్ పర్తి ఇన్స్పెక్టర్ చేరాలు,ఎస్సైలు దేవేందర్,రవి, సిద్దయ్య,ఏఎఓ సల్మాన్ పాషా,హెడ్ కానిస్టేబుల్ వివేకానంద,కానిస్టేబుల్ క్రాంతి కుమార్,తిరుపతయ్య,భరత్ కుమార్,దేవేందర్, మహేందర్,రమేష్, పూర్ణ చారి,రాజకుమార్,సోమన్న, ధనుంజయ,నాగరాజు,సునీల్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

# పట్టణంలో ముమ్మరంగా సాగుతున్న రేషన్ కార్డుల సర్వే!

**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**బుదవారం సత్తుపల్లి పట్టణం, మున్సిపాల్టీ పరిధిలో అన్ని వార్డుల నూతన రేషన్ కార్డుల పై ఇంటింటి సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది దరఖాస్తుదారుల నివాస ప్రాంతాల్లో వార్డు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితాను తయారు చేస్తున్నారు.ఒండో వార్డు అధికారిని పావని మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయాలకతీతంగా వాస్తవాలను గుర్తిస్తున్నామని, తదుపరి చర్యల నిమిత్తం మున్సిపాల్టీ కమీషనర్ నరసింహకు రిపోర్టు అందజేస్తామన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రామగళ్ళ మన్నెంకొండ – అలివేళ కుమారుడు మల్లికార్జున్ – శిరీష నూతన వధూవరుల వివాహానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణ రెడ్డి,మాజీ జడ్పీటీసీలు కొమ్ము వెంకటస్వామి,రమేష్ యాదవ్, సాక వెంకటయ్య,మాజీ ఎంపీటీసీలు రామచంద్రయ్య గౌడ్, సత్య రెడ్డి, అమ్మ పల్లి వేంకటేశ్వర రెడ్డి,గట్టు యాదవ్,బాలు,డీలర్ నాగరాజు,గట్టు మన్నెం తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
బుధవారం చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నాగిలిగొండ గ్రామానికి చెందిన మంచాల జ్యోతి కి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన చెక్కును 20,500 రూపాయలు ను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణ మాజీ సర్పంచ్ జమ్మల కృష్ణారెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏపూరి సత్యం, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలశౌరి జయరాజు మరియు పి.మురలీకృష్ణ మరియు కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిని లక్ష్మయ్య పాల్గొని ఈ యొక్క చెక్క్ నీ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో చెక్కుని తీసుకున్న లబ్ధిదారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు కి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసినారు

# బాధిత కుటుంబానికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ ఆర్థిక సహాయం

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా



**తెలంగాణ ముచ్చట్లు :** :బాధిత కుటుంబానికి యువజన కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్ ఆర్థిక సహాయం అందజేశారు.వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గీత కార్మికుడు ముంజల అనిల్ గౌడ్ ఇటివల మరణించగా బుధవారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా దిలీప్ రాజ్ మాట్లాడుతూ అనిల్ కుటుంబానికి అన్ని విధాల తోడుంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్,వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బిర్రు రాజు,ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్,నల్లబెల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కి గోపాల్,మరుపట్ల ప్రశాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బిర్రు యాకయ్య, కుమార్,వెంకన్న,సదానందం,కర్ర హరీష్ రెడ్డి,కత్తి సుధీర్,కట్కూరి రేవంత్,బాస్కె ప్రణయ్,జట్టి యుగేందర్,రాకేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల18, 19,20 తేదీలలో జీపీఓల విధివిధానాలపై సెమినార్లు

- 33 జిల్లా కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుంది...
- అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి
- టీవీఆర్ఓడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు
- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న రెవెన్యూ ప్రముఖులు
- 33 జిల్లాల జీపీఓలు సద్వినియోగం చేసుకోవాలి..

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** గ్రామ పాలన ఆఫీసర్స్(జీపీఓ) విధులు -బాధ్యతలు అనే అంశంపై (జీపీఓ లుగా రావడానికి ఆప్షన్ ఇచ్చిన వీఆర్వోలు, వీఆర్ ఏ లకు) అవగాహన కల్పించేందుకు వీలుగా ఈ నెల 19వ తేదీన ఖమ్మం వేదికగా ఖమ్మం భద్రాద్రి జిల్లాల వీఆర్వో వీఆర్ఏలకు ప్రత్యేక సెమినార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన సెమినార్ కు సంబంధించిన వివరాలను తెలిపారు ప్రధానంగా రెవిన్యూ వ్యవస్థ కు కొత్త రూపం ఇస్తూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంలోని అంశాలను భూభారత్ చట్టం నిర్వహణలో గ్రామస్థాయి ఆఫీసర్లుగా ఉండే జిపిఓలకు అవగాహన కల్పించేందుకే ఈ సెమినార్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఇందులో భాగంగా 1) గ్రామ లెక్కలు- నిర్వహణ, 2) అన్ని రకాల ధ్రువీకరణల జారీ కై... విచారణ నివేదికలు సమర్పించుట,

3) ప్రభుత్వ భూములు( చెరువులు, శిఖం భూములు, కాలువల భూములు, అన్ని రకాల ప్రభుత్వ భూములు) ఆక్రమణ- విచారణ, ప్రభుత్వ భూముల రక్షణ కల్పించుట, 4) భూవివాదాలు - విచారణ నివేదికలు - సర్వేయర్ కు సహకరించుట, 5) ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రాణనష్టాలు సంభవించకుండా... పంటలు ఆస్తి నష్టం జరిగినప్పుడు..నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి చేరవేయుట..పునరావాసం కల్పించుట, ... అవగాహన కల్పించుట, 6 ) ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల అమలులో... లబ్ధిదారులు ఎన్నిక... అవగాహన కల్పించుట, 7 ) సమస్త ఎన్నికల విధులు- వీఆర్వోల బాధ్యతలు..... ప్రోటోకాల్ విధులు- అవగాహన, 8) గ్రామాలలో... క్లస్టర్లలో... మండల్ లో... సమస్త ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, సందర్శించినప్పుడు... అందుబాటులో ఉండి తగిన సమాచారం అందజేయాలి, 9) ప్రభుత్వం, సీసీఎల్ ఏ, కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దారు కేటాయించిన విధులను కూడా నిర్వహించాలి, తదితర పై విధులు- బాధ్యతలపై. %ా%. మీ జిల్లాలోని.... రెవెన్యూ అనుభవజ్ఞుల ( రెవెన్యూ ఎక్స్పర్ట్ ) లతో జీపీఓలుగా రావడానికి విల్లింగ్ ఇచ్చినటువంటి వారందరినీ సమీకరించి ఈ నెల 18, 19, 20 తేదీలలో ఒకరోజు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకోవాలని అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులను రాష్ట్ర నాయకత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తరపున గరికె ఉపేంద్రరావు రాష్ట్ర అధ్యక్షులు, వి లక్ష్మీ నరసింహులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కారుమూరి చంద్రయ్య రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, కోన బోయిన ప్రసాద్ రాష్ట్ర కోశాధికారి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తరపున ప్రకటన విడుదల చేశారు. భూ భారతి చట్టం పైనా అవగాహన సదస్సులుఈనెల 18వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈ సెమినార్లు నిర్వహించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు పిలుపునిచ్చారు దీనిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారత చట్టం పైన కూడా జిపిఏవోలుగా రానున్న వారికి అవగాహన కల్పించడం ప్రధాన కర్తవ్యం అని అన్నారు దీనిలో భాగంగా

1) భూభారతి 2025, ఆర్ ఓ ఆర్ చట్టం పై- అవగాహన,
2) వీఆర్వో ల విధులు- బాధ్యతలపై అవగాహన,
3) విలువలు - మనం పాటించాల్సిన పద్ధతులపై అవగాహన,
4) మానవ సంబంధాలు - అవగాహన,
5) పని (విధులు)- జీవితాన్ని మనం సమన్వయం చేసుకోవడం ఎలా ?- అవగాహన, 6) ఉద్యోగులు.. సర్వీస్ రూల్స్.. హక్కుల పై - అవగాహన కల్పించేందుకు వీలుగా ఈ సెమినార్లు నిర్వహిస్తున్నామని గరికె ఉపేంద్ర రావు తెలిపారు.

# జే.వి.ఆర్ ఓసి మేనేజర్ ను కలిసిన ఐ.ఎన్.టి.యు.సి బృందం

## ఐ.ఎన్.టి.యు.సి కమిటీ నూతన సభ్యులను పరిచయం చేసిన క్రాంతి కుమార్.



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:** సత్తుపల్లి లో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావును కలిసిన బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ మరియు ఐఎన్టీయూసీ బృందం. జే.వి.ఆర్ ఓసి ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో వివిధ కమిటీలో నూతనంగా ఎన్నుకోబడిన నాయకులు కాజా మొయినుద్దీన్ ( మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ ), చంద్రమౌళి ( ఓల్డ్ సిహెచ్పి ఇంచార్జ్ ), ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగేంద్రరావు, జనగాం శ్రీనివాస్, దావూద్ ( మైన్స్ కమిటీ ) సభ్యులను మేనేజర్ రాజేశ్వరరావు కు పరిచయం చేసిన బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్.

క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా సింగరేణిలో అత్యధికంగా ఉత్పత్తి సాధిస్తున్నటువంటి జె.వి.ఆర్ ఓసి ఉ ద్యోగులకు ఇన్సెంటివ్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జే.వి.ఆర్ ఓసిలో ఐ.ఈ.డి నార్మ్స్ ప్రకారం వివిధ డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని కోరారు. ఉద్యోగులకు యాక్టింగ్ ఆధారంగా ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. జే.వి.ఆర్ ఓసి అత్యధికంగా సుమారు16 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నిర్దేశించిన క్రమంలో జే.వి.ఆర్ ఓసి లో నూతనంగా హెచ్.ఇ.ఎం.ఎం మిషనరీ శవల్స్ , డోజర్స్, డంపర్లు, మోటార్ గ్రేడర్లు మరియు అత్యధిక కెపాసిటీ వాటర్ స్ప్రింక్లర్స్ తెప్పించాలని కోరారు. గత ఆర్థిక సంవత్సరం సింగరేణిలో ఎక్కడ లేని విధంగా జె.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన సుమారు112 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన ఉద్యోగులకు ప్రత్యేక బహుమతులు ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్ , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ), జే.వి.ఆర్ ఓసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్ నాయకులు రఫీ, రషీద్ , బాలకృష్ణ , మురళి, కిషన్ రావు , పొట్టి కిరణ్, మున్వర్ ఖాన్, శ్రీధర్ , అఫ్సర్, శేషపు శీను, రమేష్ , చెరుకు రాజు, నరేందర్, మోసిన్ సదానందం, హరికుమార్ , తిరుపతి ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి....



- జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు భూ భారతి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ
- భూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం భూ భారతిపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ఖమ్మం జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి చట్టంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల నిర్వహణ, షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, మండల కేంద్రాల్లోని ముఖ్యమైన ప్రదేశాలు, గ్రామ పంచాయతీ ఆఫీసులు, తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద పోస్టర్స్ ప్రదర్శించాలని, కరపత్రాలను తయారుచేసి గ్రామాలలో పంచాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.

ఏప్రిల్ 17 నుండి 30 వరకు ఉదయం 9.00 గంటల నుండి మ. 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నియోజకవర్గ మండల కేంద్రాల వారీగా నిర్వహించు అవగాహన కార్యక్రమాల వివరాలు:-

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోఏప్రిల్ 17 న ఉదయం 9.00 గంటలకు నేలకొండపల్లి మండలంలో, ఏప్రిల్ 19న ఉదయం 9.00 గంటలకు తిరుమలాయపాలెం మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు కూసుమంచి మండలంలో, ఏప్రిల్ 21 న ఉదయం 9.00 గంటలకు ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గంలో ఏప్రిల్ 21 న మధ్యాహ్నం 2.00 గంటలకు ఖమ్మం అర్బన్ మండలంలో, ఏప్రిల్ 22న ఉదయం 9.00 గంటలకు రఘునాథపాలెం మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 22 న మధ్యాహ్నం 2.00 గంటలకు ముదిగొండ మండలంలో, ఏప్రిల్ 23 న ఉదయం 9.00 గంటలకు మధిర మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఎర్రుపాలెం మండలంలో, ఏప్రిల్ 24న ఉదయం 9.00 గంటలకు చింతకాని మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు బోనకల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.వైరా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 25 న ఉదయం 9.00 గంటలకు వైరా మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఏన్కూరు మండలంలో, ఏప్రిల్ 26 న ఉదయం 9.00 గంటలకు కొణిజర్ల మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు సింగరేణి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 28 న ఉదయం 9.00 గంటలకు సత్తుపల్లి మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు వేంసూర్ మండలంలో, ఏప్రిల్ 29 న ఉ దయం 9.00 గంటలకు కల్లూరు మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు పెనుబల్లి మండలంలో, ఏప్రిల్ 30న ఉదయం 9.00 గంటలకు తల్లాడ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 30 న మధ్యాహ్నం 2.00 గంటలకు కామేపల్లి మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలోని రైతులు, భూ యజమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సును జయప్రదం చేయండి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి, నూతన ఆర్ ఓ ఆర్ చట్టం పై ఈనెల 17వ తేదీన అనగా గురువారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి భవన్ లో అవగాహన సదస్సు జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సుకు ఇతర రెవెన్యూ శాఖ అధికారులు, నిపుణులు పాల్గొని సందేహాలను నివృత్తి చేస్తారని పేర్కొన్నారు. కావున రైతు సోదరులు, భూ యజమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# నేడు పెద్దమందడిలో భూభారతిపై అవగాహన సదస్సు- పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి




**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:** జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు పెద్దమందడి మండలం రైతు వేదికలో భూభారతి పై నేడు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ చట్టం భూభారతి పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలని లక్ష్యంతో దీనిపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ప్రభుత్వం కోరిందని తెలిపారు. తెలంగాణలో ధరణి స్థానంలో భూభారతికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. నేడు నిర్వహించే భూభారతి సదస్సుకు ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున హాజరుకావాలని తాసిల్దార్ కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

# భూ భారతి – కొత్త ఆర్.ఓ. ఆర్. చట్టం పై అధికారులు సంపూర్ణ అవగాహన కల్గివుండాలి...

- ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ
- రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల్లో చట్టంపై అవగాహన
- భూ భారతి – కొత్త ఆర్.ఓ.ఆర్. చట్టంపై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అధికారులు సంపూర్ణ అవగాహన కల్గివుండాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం ఇంచార్జ్ కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, రెవెన్యూ శాఖ అధికారులతో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, భూమి హక్కుల భద్రతకు, భూ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. తహశీల్దార్లు చట్టంపై పూర్తి అవగాహన కలిగి, మండల, గ్రామ స్థాయి అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్ లు వారి కార్యాలయ సిబ్బందికి చట్టంపై పూర్తి స్పష్టత వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో చట్ట అమలుకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలాన్ని ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. రెవెన్యూ సదస్సులు చేపట్టి, ప్రజల్లో చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు తెలిపారు.

ఎంపిడివో, ఎంపీవో, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను రెవెన్యూ సదస్సుల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. సదస్సులకు కనీసం 500 లకు పైగా జన సమీకరణ చేయాలని, ఫంక్షన్ హాల్, త్రాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా రెవెన్యూ సదస్సులు సజావుగా చేపట్టాలన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి, వచ్చిన రైతులకు కొత్త చట్టానికి సంబంధించి కరపత్రాలు ఇవ్వడం, వారి సందేహాలను నివృత్తి చేయడం చేయాలన్నారు. సందేహాల నమోదుకు రిజిస్టర్ నిర్వహించాలన్నారు.

వాతావరణ పరిస్థితులను గమనిస్తూ, ధాన్య కొనుగోలు లో ఇబ్బందులు తలెత్తకుండా తహశీల్దార్లు చర్యలు చేపట్టాలన్నారు. తహశీల్దార్లు వారి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ సమస్యలుంటే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. మొక్కజొన్న కొనుగోలులో సమస్యలుంటే మార్క్ ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని తగుచర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, కొత్త చట్టం, కొత్త రూల్స్ పై అధికారులు పూర్తి అవగాహన పొందాలన్నారు. చట్టాన్ని ఒకటికి రెండుసార్లు చదివి అవగతం చేసుకోవాలన్నారు. గురువారం నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభించనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు.

వ్యవసాయ, వ్యవసాయేతర భూముల సమర్థవంత నిర్వహణ చేయాలన్నారు. 2020 లో ఉన్న రికార్డుల తప్పొప్పులను సరిచేయడానికి ఫిర్యాదుదారు ఒక సంవత్సరం లోపు దరఖాస్తు చేయాలని ఈ దిశగా అవగాహన కల్పించాలని అన్నారు. చట్టంలో 11 మాడ్యూల్స్ ఇచ్చారని, ఒక్కో మాడ్యూల్ లో 2 నుండి 3 మాడ్యూల్స్ ఉన్నాయని అన్నారు. ప్రతి మాడ్యూల్ ని క్లిస్టర్ క్లియర్ గా అర్థం చేసుకొని అమలుచేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ఎలాంటి సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయం రైతులకు సూచించాలన్నారు. కొత్త చట్టంపై రైతుల్లో ఎలాంటి అభద్రతా భావం కలిగి ఉండకూడదని, భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయనే అనే నమ్మకం ప్రజల్లో కల్పించాలని తెలిపారు. వారసత్వ భూ బదలాయింపు, సాదాబైనామ భూముల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంలోని కీలక అంశాలు, తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూముల మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, తప్పుచేసిన అధికారులపై ఎలాంటి చర్యలు, సివిల్ కోర్టుల పాత్ర, న్యాయ సహాయం, భూదార్ కార్డు, గ్రామ రెవెన్యూ రికార్డులు తదితర చట్టంలోని అంశాలను విశదీకరించి, రెవెన్యూ అధికారులకు చట్టంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారుల సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేంద్ర గౌడ్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లాలోని మండల తహశీల్దార్లు, కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ హుండీ లెక్కింపు



**తెలంగాణ ముచ్చట్లు :** శీ కోదండ రామాలయం బెల్లంపల్లి టెంపుల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులు వేసినటువంటి కానుకలను ఈరోజు అనగా బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా దేవాదాయ శాఖ పరిశీలకుడు రంగురవి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడినవి. హుండీలో వచ్చిన కానుకల వివరాలు అక్షరాల అరవై ఒక్క వేయి ఒక్క వంద ఆరు రూపాయలు(61106/– )వచ్చిన్నటుగా నిర్ధారించారు.ఇట్టి హుండీ యందు మిశ్రమ బంగారం కానీ మిశ్రమ వెండి గాని విదేశీ కరెన్సీ గాని ఎలాంటివి రాలేదని తెలిపారు. అనంతరం యధావిధి హుండీలను సీలు వేసి మరల యద స్థానంలో ఉంచడం జరిగినది, హుండీ లెక్కింపునకు రామాలయం ఈవో రవికుమార్,గంగపురి ఈవో బాపురెడ్డి, ఇస్గాం ఈవో వేణుగోపాల గుప్తా,బెల్లంపల్లి రామాలయం ప్రధాన అర్చకులు వేణుగోపాల చారి, రామకృష్ణ చారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక చేయూతను అందించిన స్నేహితులు..... 30 వేల రూపాయలు అందజేత...



**తెలంగాణ ముచ్చట్లు :** మోటకొండూర్ మండలం గ్రామం వర్టూరు నివాసి అయినటువంటి పల్లె పరమేష్ సతీమణి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న( 2002– 2003) బ్యాచ్ చిన్ననాటి స్నేహితులు వారి కుటుంబాన్ని పరామర్శించి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో బొట్ల, శ్రీనివాస్ బొలగాని, శ్రీధర్ మల్లిపెద్ది, సంజీవరెడ్డి వంగపల్లి, దయాకర్ సూరపంగా,శ్రీకాంత్ గాజుల, భాను భువనగిరి, నర్సింగరావు బొట్ల, తిరుమలేష్ పల్లె, మధు మొగిలిపాక ,మధు పాల్గొన్నారు.

# ఈడి ముసుగులో...ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ ప్రతీకార చర్యలు



**తెలంగాణ ముచ్చట్లు :** ఈడి ముసుగులో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్ష పార్టీలపై ప్రతీకార చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అంక్షారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడి అక్రమంగా చార్జిషీట్ దాఖలు చేయడానికి నిరసిస్తూ గజ్వేల్ సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. అధికారం కోసం ప్రధాని నరేంద్ర మోడీ దుర్మార్గ చర్యలకు ఒడిగడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను తన చెప్పు చేతల్లో ఉంచుకుంటూ నిర్వీర్యం చేస్తున్న ఆయనకు దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో నిలదీస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై కక్ష తీర్చుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. అయితే 2012 లో అప్పటి బిజెపి ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి ఫిర్యాదు చేయగా, 13 ఏండ్ల అనంతరం ఈ అంశాన్ని తెరపైకి తేవడంలో అంతర్యాన్ని అర్థం చేసుకోవచ్చని అన్నారు. అలాగే ఈనెల 25వ తేదీన నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంపై నిర్ణయం తీసుకుంటామని ప్రత్యేక కోర్టు ప్రకటించిన నాలుగు రోజుల్లోనే చార్జి షీట్ దాఖలు చేసి వేధింపులకు గురి చేయడం సహించరానిదని నిలదీశారు. దివంగత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన నేషనల్ హెరాల్డ్ పత్రికను అక్రమంగా సీజ్ చేయడంతో పాటు కేసులు బనాయిస్తే భయపడతారనుకోవడం వారి భ్రమే అవుతుందని స్పష్టం చేశారు. చట్టబద్ధ పాలన ముసుగులో ప్రధాని మోడీ తన అధికారాలను దుర్వినియోగం చేస్తుండగా, కులాలు, మతాలు, ప్రాంతాల పేరిట దేశంలో చిచ్చుపెడుతున్నట్లు విమర్శించారు. అయితే సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమంగా బనాయిస్తున్న కేసులపై కాంగ్రెస్ పార్టీ న్యాయపోరాటం చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ బాధ్యులు సమీర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నియోజక వర్గ బాధ్యులు అజహర్, నేతలు సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, యాదగిరి, నేత నాగరాజు, అంజద్, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, చెప్యాల శేఖర్, సొక్క%శీ% సురేష్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూర్ మండలంలో ఐకెపి వరి దాన్యం కేంద్రాల ప్రారంభం...



**తెలంగాణ ముచ్చట్లు :** మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి,దిలావర్పూర్ ,కాటేపల్లి కొండాపూర్, కదిరేని గూడెం గ్రామాల్లోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పిస్తూ ధాన్యం అమ్మిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకొంటుంది. ఎవ్వరు కూడా దళారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని, అందరు కూడా ఐకెపి సెంటర్లోనే ధాన్యమును అమ్మాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ వైస్ చైర్మన్ మదార్ గౌడ్ , మోటకొండూరు ఎంపీడీవో ఇందిర, ఏపియం సత్యనారాయణ , ఆర్ ఐ రామారావు ,మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత , సీసీలు మల్లేష్ ,సంతోష , ఏఈఓ, ఆయాగ్రామాల సంఘాల అధ్యక్షులు,వివోఏలు ఐకెపి కొనుగోలు కేంద్రాల కమిటీ మెంబర్స్ రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక


# సినిమా



## అందంలో అప్సరస ఆమె

చాలా మంది ముద్దుగుమ్మలు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. గ్లామర్ పాత్రలు మాత్రమే కాదు అవకాశం వస్తే ఎలాంటి పాత్ర అయినా చేస్తున్నారు. ఇక పై ఫొటోలో ఉన్న హీరోయిన్ ను గుర్తుపట్టారా. మొన్నటి వరకూ ఎక్కడ చూసినా ఆమె పేరే వినిపించింది. ఆమె వీడియోనే కనిపించింది.. తన అందంతో ప్రేక్షకులను కవ్విస్తుంది ఆ బ్యూటీ. అలాగే నటనతోనూ ఈ అమ్మడు తోపే.. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టారా.? ఆమె కేవలం నటి మాత్రమే కాదు నిర్మాత కూడా.. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది ఆమె. ఎవరో గుర్తుపట్టారా.? అందానికి కేరాఫ్ అడ్రస్ ఆమె..పై ఫొటోలో ఉన్న నటి ఎవరో కాదు మలయాళ ముద్దుగుమ్మ మంజు వారియర్. తన 16వ ఏట 1995లో సాక్ష్యం అనే సినిమాతో తెరంగేట్రం చేసింది. మలయాళ ఇండస్ట్రీలో ఆమె ఎన్నో సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. అలాగే ఎన్నో పురస్కారాలు కూడా అందుకుంది. ఏ పళయుం కదన్ను సినిమాలోని నటనకుగానూ మంజు కేరళ రాష్ట్ర ఉత్తమ సినీ నటి పురస్కారం లభించింది. ఆ తరువాత ఆమె వరసగా నాలుగు సార్లు ఫిలింఫేర్ ఉత్తమ నటి పురస్కారం గెలుచుకుంది మంజు.ఇక పై ఫోటో ఆమె నటించిన అసురన్ సినిమాలోది. ధనుష్ హీరోగా నటించిన అసురన్ సినిమాలో ఆమె అద్భుతంగా నటించింది. ఈ సినిమాలో ధనుష్ భార్యగా కనిపించింది మంజు. వెట్రిమారన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇక మొన్నామధ్య ఈ అమ్మడు సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న వెట్టయన్ అనే సినిమాలో నటించింది. ఈ సినిమా నుంచి విడుదలైన ఓ సాంగ్ లో మంజు తన స్టెప్పులతో ఆకట్టుకుంది. దాంతో సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఆ సాంగే కనిపించింది. ఆ సాంగ్ లో మంజు స్టెప్పులు ఇన్ స్టాలో రీల్స్ గా వైరల్ అవుతుంది. ఇటీవలే విడుదల 2 సినిమాలో విజయ్ సేతుపతికి జోడీగా నటించి ఆకట్టుకుంది.



## మీరు రోజూ పెరుగు తింటున్నారా..



వేసవికాలంలో చాలా మంది రోజూ పెరుగు తింటారు. ఇది శరీరానికి మంచిదా లేదా అన్న సందేహం చాలా మందిలో ఉంటుంది. దీని ప్రభావం ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని బట్టి మారుతుంది. ప్రతి మనిషి శరీరంలో రుమాటిజం, పిత్తం, కఫం అనే మూడు దోషాలు ఉంటాయి. వీటి స్థితిని బట్టి పెరుగు తినడం మంచిదా చెడ్డదా అనేది నిర్ణయించవచ్చు. కొంతమందికి పెరుగు తింటే ఆరోగ్యం బాగుంటుంది. ఇంకొందరికి మాత్రం సమస్యలు మొదలవుతాయి.పెరుగు చల్లదని అనిపించినా.. ఇందులో కొన్ని లక్షణాలు శరీర ఉష్ణోగ్రతను పెంచేలా పనిచేస్తాయి. అందుకే ప్రతిరోజూ పెరుగు తినడం అందరికీ మంచిది కాదు అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కొంతమందిలో పెరుగు తిన్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరగడం, జీర్ణ సమస్యలు, పొట్టలో ఉబ్బరం వంటి సమస్యలు కనిపించవచ్చు. ముఖ్యంగా పెరుగు పులిచి ఉంటే.. ఇది తినడం వల్ల అసౌకర్యాలు ఎక్కువవుతాయి.

పెరుగు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. ఇది కొంతమందిలో అసౌకర్యం కలిగించవచ్చు. తినగానే వెంటనే జీర్ణం కావాలనుకునే వారికి ఇది సూటవ్వకపోవచ్చు. పెరుగు ఎక్కువగా తింటే మలబద్ధకం వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే కొందరికి శ్వాస సంబంధిత సమస్యలు వస్తాయి. పెరుగు తిన్న వెంటనే అలాంటి ప్రభావాలు కనిపించకపోవచ్చు కానీ క్రమంగా తినడం వల్ల అవి కనబడుతాయి.చాలా మందికి పెరుగు తిన్న తర్వాత మొటిమలు, చర్మంపై గరుకుదనం, ర్యాష్‌లు వచ్చే అవకాశం ఉంటుంది. శరీరంలో వేడి పెరిగినట్లు అనిపించవచ్చు. ఇది అందరికీ ఉండకపోవచ్చు కానీ కొంతమందిలో స్పష్టంగా కనిపిస్తుంది. పెరుగు తేమతో కూడిన ఆహారం. ఈ తేమ కారణంగా శరీరంలో శ్లేష్మం పేరుకుపోతుంది. ఇది ముక్కు దిబ్బడ, ఛాతిలో బరువుగా ఉండటం లాంటి ఇబ్బందులు కలిగిస్తుంది. అంతేకాదు కొన్నిసార్లు ఒళ్లు వేడెక్కే ఛాన్స్ కూడా ఉంది.

పెరుగు తినడం పూర్తిగా తప్పు కాదు. కానీ ప్రతి రోజు తినాలంటే దాని ప్రభావాన్ని గమనిస్తూ తినడం మంచిది. కొంచెం తిన్నా మీ శరీరానికి ఎలా పనిచేస్తుందో గమనించాలి. సమస్యలు ఉంటే తగ్గించాలి లేదా ఆపేయాలి. ఈ వేసవిలో మీరు కూడా పెరుగు తింటున్నారా..? అయితే ఈ విషయాలు గుర్తు పెట్టుకోండి. ఆరోగ్యాన్ని బట్టి నిర్ణయం తీసుకోండి.

## బాబోయ్.. పసిడి ఆల్‌టైమ్ రికార్డు..




పెళ్లిళ్ల సీజన్ మొదలైంది. బంగారం ధర పెరగడం వల్ల వివాహ బడ్జెట్ తీవ్రంగా ప్రభావితమైంది. బంగారం సామాన్యులకు అందనంత దూరంలోకి వెళ్ళిపోయింది. దేశీయ బంగారం ఫ్యూచర్స్ ధరలు ఈరోజు కొత్త రికార్డు సృష్టించాయి. ప్రపంచ మార్కెట్లో ధరలు పెరగడం వల్ల దేశీయ మార్కెట్లో కూడా ధరలు నిరంతరం పెరుగుతున్నాయి. సుంకాలపై అనిశ్చితి, అమెరికా–చైనా వాణిజ్య యుద్ధం తీవ్రతరం కావడంతో బంగారం సురక్షితమైన స్వర్గధామ ఆస్తిగా బలపడుతోంది. ఫ్యూచర్స్ మార్కెట్లోనే కాదు, స్పాట్ మార్కెట్లో కూడా బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రస్తుతం 1650 పెరిగి తులం బంగారం ధర 98,100తో ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. అంటే లక్షకు అతి సమీపంలో ఉందన్నట్లు. వెండి ధర కూడా లక్షకు చేరుకుంది. ఎక్స్ఛేంజ్‌లో బంగారం ధరలో భారీ పెరుగుదల ఉంది. బుధవారం మధ్యాహ్నం, %వీజుశ%లో బంగారం ధర 10 గ్రాములకు 1.71 శాతం లేదా రూ.1,600 పెరిగి రూ.95,051కి చేరుకుంది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. %వీజుశ%లో వెండి బుధవారం మధ్యాహ్నం నాటికి 1.50 శాతం లేదా రూ.1,425 పెరిగి కిలోకు రూ.96,199కి చేరుకుంది.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఏర్పడినప్పుడల్లా, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తలెత్తినప్పుడల్లా, ప్రపంచ వాణిజ్యంలో సంక్షోభం ఏర్పడినప్పుడల్లా లేదా ప్రపంచం ఎదుర్కొంటున్న ఏదైనా కొత్త సమస్య తలెత్తినప్పుడల్లా బంగారం సురక్షితమైన స్వర్గధామంగా బలపడటం ప్రారంభమవుతుంది. ఈ పరిస్థితులలో పెట్టుబడిదారులు, కేంద్ర బ్యాంకులు బంగారం పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేస్తాయి. ఇది బంగారం ధరలను పెంచుతుంది. ఈ సమయంలో సుంకాల రూపంలో ప్రపంచ వాణిజ్యానికి కొత్త సవాలు ఎదురైంది. సుంకాలకు సంబంధించి అనిశ్చితి ఉంది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం పెరుగుతోంది.

## రోహిత్ రేంజు! రూ.275 లేని పేదరికం నుంచి ఇప్పుడు అరుదైన గౌరవం వరకు..




ఫామ్ ఈజ్ టెంపరరీ, క్లాస్ ఈజ్ పర్మినెంట్.. గొప్ప గొప్ప ఆటగాళ్లు ఫామ్ కోల్పోయి కాస్త ఇబ్బంది పడుతున్న సమయంలో, వాళ్లు మళ్లీ ఫామ్ అందుకున్న టైమ్‌లో మాట వాడుతుంటారు. అది అక్షర సత్యం. క్రికెట్ గురించి మాట్లాడుకుంటే.. ఎంతో మంది దిగ్గజ క్రికెటర్లు.. కెరీర్ బిగినింగ్ నుంచి వేల పరుగులు చేసి, పదుల సంఖ్యలో సెంచరీలు చేసి, ఎన్నో మ్యాచ్‌లను వంటి చేత్తో గెలిపించి, తమ దేశాన్ని అంతర్జాతీయ వేదికల్లో విశ్వవిజేతగా నిలిపిన తర్వాత కూడా కొన్నిసార్లు కెరీర్ చివరి దశలో వాళ్ల స్థాయికి తగ్గట్లు ఆడలేకపోతుంటారు. దాంతో.. సహజంగానే విమర్శలు కూడా వస్తుంటాయి. రన్స్ చేయలేనప్పుడు రిటైర్మెంట్ ఇచ్చేయొచ్చు కదా అంటూ కొంతమంది కాస్త ఘాటుగా రియాక్ట్ అవుతుంటారు. దురదృష్టవశాత్తు ప్రస్తుతం రోహిత్ శర్మ విషయంలో కూడా ఇలాంటి విమర్శలే ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్నాయి.ఐపీఎల్ 2025లో భాగంగా ముంబై ఇండియన్స్ తరఫున ఆడుతున్న రోహిత్ శర్మ సరైన ఫామ్‌లో లేదని, రన్స్ చేయలేకపోతున్నాడని, జట్టుకు భారంగా మారాడంటూ హిట్‌మ్యాన్‌ను దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ఇలాంటి విమర్శలు ఒక పక్క వినిపిస్తున్న టైమ్‌లోనే.. అసలు రోహిత్ శర్మ అంటే ఎవరో తెలిసేలా.. ఎంసీఏ ముంబై క్రికెట్ అసోసియేషన్ అద్భుతమైన నిర్ణయం తీసుకుంది. ముంబైలోని ప్రతిష్టాత్మక వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్‌కు రోహిత్ శర్మ పేరు పెడుతున్నట్లు వెల్లడించింది. ఎంతో చరిత్ర కలిగిన వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్‌కు పేరు పెట్టడం అంటే సాధారణ విషయం కాదు. ముంబై నుంచి ఎంతో మంది క్రికెటర్లు వచ్చినా.. అది కొద్ది మందికి మాత్రమే ఈ అరుదైన గౌరవం దక్కింది. ఇప్పుడు ఆ గౌరవం రోహిత్ శర్మకు కూడా దక్కుతుంది. రోహిత్ పేరు మీద ఓ స్టాండ్‌కు నామకరణం చేయనున్నారు.ఇప్పటికే వాంఖడేలో క్రికెట్ సచిన్ టెండూల్కర్‌తో పాటు మరి కొంతమంది దిగ్గజాల పేరుతో స్టాండ్స్ ఉన్నాయి. ఇక నుంచి రోహిత్ శర్మ స్టాండ్ కూడా దర్శనమివ్వనుంది. రోహిత్ శర్మకు దక్కుతున్న ఈ అరుదైన గౌరవానికి రోహిత్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇది రా రోహిత్ రేంజ్ అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. రోహిత్‌పై వచ్చే విమర్శలకు సమాధానం ఇస్తున్నారు. నిజానికి ఇప్పుడు వాళ్ల సంతోషంలో అర్థం, వాళ్ల కోపానికి కారణం ఉంది. ఎందుకంటే.. రోహిత్ శర్మ చాలా మంది క్రికెటర్లలా కాదు.. చాలా పేదరికం నుంచి పైకొచ్చిన ఆటగాడు. తల్లిదండ్రులకు భారమై.. అమ్మమ్మ ఇంట్లో ఉండి పెరిగిన బిడ్డ. స్కూల్ ఫీజు కోసం కనీసం 275 రుపాయాలు కూడా లేని కడు పేదరికం నుంచి ఈ స్థాయికి చేరుకున్న రోహిత్ శర్మ కచ్చితంగా ఎంతో మందికి స్ఫూర్తి. రోహిత్ శర్మ ఓ స్కూల్ తరఫున క్రికెట్ ఆడుతుంటే దినేస్ లాడ్ అనే ఓ పెద్ద స్కూల్ కోచ్ చూశాడు. అప్పుడే రోహిత్‌లోని టాలెంట్‌ను అతను గుర్తించాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in